ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం


మున్సిపాలిటీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న మేయర్ దండు నీతూకిరణ్, అధికారులు

నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు అన్ని మండలాలు, గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలోనూ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. తెలంగాణ తల్లికి పూలమాలలు వేశారు. జాతీయ గీతం ఆలపించి, అమర వీరులకు నివాళులు అర్పించారు. నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో మేయర్ నీతూ కిరణ్ జెండాను ఎగురవేశారు. జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయంలో చైర్మన్ దాదాన్నగారి విఠల్ రావు జాతీయజెండాను ఎగరవేసి వందనం చేశారు. అమర వీరులుకు శ్రద్ధాంజలి ఘటించారు. -సాక్షి నెట్‌వర్క్


నగరంలోని ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం వద్ద జెండా ఎగురవేసిన అధికారులు


సీపీ క్యాంప్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న సీపీ కల్మేశ్వర్, సిబ్బంది

అమరుల త్యాగాలను విస్మరించిన బీఆర్ఎస్, కాంగ్రెస్

–ధన్‌పాల్ సూర్యనారాయణ, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే

సుభాష్‌నగర్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను బీఆర్ఎస్, కాంగ్రెస్ విస్మరిస్తోందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆరోపించారు. నగరంలోని వినాయక్‌నగర్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా అమరవీరుల స్తూపానికి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం కలెక్టరేట్‌లో జరిగిన అవతరణ వేడుకలకు హాజరయ్యారు. అంతకుముందు ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో అసువుల బాసిన అమరుల త్యాగాలు మరువలేనివన్నారు. తెలంగాణ చిన్నమ్మగా పిలుచుకునే కేంద్ర మాజీ మంత్రి సుష్మాస్వరాజ్ పార్లమెంట్‌లో తెలంగాణ గళాన్ని వినిపించి, బీజేపీ పూర్తి మద్దతు పలికిందని గుర్తుచేశారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే తలరాతలు మారుతాయనుకున్న నిరుద్యోగులు, రైతుల పరిస్థితి మరింత అధ్వానంగా మారిందని ఆరోపించారు. అమరుల త్యాగాల మీద గద్దెనెక్కిన బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకుందని విమర్శించారు. కాంగ్రెస్ కూడా అమరులను గుర్తించడంలో కాలయాపన చేస్తుందని, వారి కుటుంబాలకు ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్‌రూం ఇండ్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్‌చేశారు. వారిని అన్ని విధాలుగా ఆదుకోవాన్నారు. బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలున్నారు.


నగరంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..


నగరంలోని రెడ్‌క్రాస్ కార్యాలయంలో ..


డీఐజీ జోన్ 2 క్యాంప్ కార్యాలయంలో..


నగర పోలీస్ కార్యాలయంలో..


సీపీఐ ఆధ్వర్యంలో..


రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో..


నగరంలోని జెడ్పీ కార్యాలయంలో..


బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో..


నగరంలో టీడీపీ ఆధ్వర్యంలో..


డిచ్‌పల్లి తహసీల్ కార్యాలయంలో..


మోపాల్ మండలకేంద్రంల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో..


డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో..


సిరికొండలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..


తూంపల్లి సొసైటీ వద్ద..


సిరికొండలో బీజేపీ ఆధ్వర్యంలో..


ధర్పల్లిలో ఎంపీపీ కార్యాలయం వద్ద..


జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో..


ఇందల్వాయి మండల కేంద్రంలో..


మోపాల్ మండల పరిషత్‌కార్యాలయంలో..


నగరంలోని ఐడీసీఎంఎస్ కార్యాలయంలో..


నగరంలోని టీఎన్‌జీవో కార్యాలయంలో..


నగరశివారులోని స్నేహ సొసైటీలో..


గుండారం పీఏసీఎస్ వద్ద..


రూరల్ పోలీస్ ఠాణాలో..

ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం..

–మానాల మోహన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార కోఆపరేటివ్ చైర్మన్

ఖలీల్‌వాడి: ప్రజాపాలన అందించడమే కాంగ్రెస్ ధ్యేయమని, పదేళ్ల దొరల తెలంగాణకు ప్రజలు స్వస్తి పలికి కాంగ్రెస్‌కు పట్టం కట్టారఅన్నాని డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార కోఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి రు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ భవన్ వద్ద ఆయన జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం మానాల మాట్లాడుతూ.. జిల్లా ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబమే అన్ని విధాలుగా తెలంగాణ పేరుతో లబ్ధి పొందారన్నారు. దీంతో తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర ప్రజలందరికీ అంకితం చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రివర్గ సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశవేణు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పా గంగారెడ్డి, వేణు రాజ్, సంతోష్, రాంభూపాల్, మటం రేవతి, ప్రీతం, వినయ్, సుభాష్ జాదవ్, రామకృష్ణ, సాయిరెడ్డి, సుజాత గాజుల, ఉష పోల, చంద్రకళ, విజయ లక్ష్మి, ప్రమోద్, మహేందర్, శుభం, శోభన్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఏఈ రాజేందర్‌కు అవార్డు



డిచ్‌పల్లి: మండలంలోని బర్ధిపూర్ ట్రాన్స్‌కో ఏఈ రాజేందర్ ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా హన్మకొండలోని ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు.

సూర్యాపేటకు తరలిన పీవోడబ్ల్యూ ప్రతినిధులు



సిరికొండ: సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరుగుతున్న ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులకు మండలం నుంచి సంఘ నాయకులు ఆదివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పీవోడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గోదావరి మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడాలని ఆమె కోరారు. జిల్లా ఉపాధ్యక్షురాలు సత్యమ్మ డివిజన్ అధ్యక్షురాలు రమ, పుష్పలత, నాగమణి, నర్సక్క తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి



నిజామాబాద్ రూరల్: ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మోటూరి మురళిగుప్తా అన్నారు. జిల్లా కేంద్రంలోని జోస్ అలుకాస్ జువెలరీ షోరూం ఆవరణలో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఆర్యవైశ్య మహాసభ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా మురళి మాట్లాడుతూ.. రెడ్‌క్రాస్ సౌజన్యంతో ప్రతి సంవత్సరం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి యువత రక్తదానం చేయడానికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. సుమారు 50 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. పోల సుధాకర్ గుప్త, నంగునూరు పోచయ్య గుప్తా, మహంకాళి విజయ్ కుమార్ గుప్తా, బచ్చు పురుషోత్తం గుప్తా, శేనిశెట్టి కిషన్ గుప్తా, సిద్ధంశెట్టి విజయ్ కుమార్ గుప్తా, గన్నవరం సవిత గుప్తా, చెన్న కార్తీక్ గుప్తా, జోస్ అలుకాస్ మేనేజర్ స్మితిష్, రెడ్ క్రాస్ అధ్యక్షుడు బుస్స ఆంజనేయులు, సిబ్బంది సుమలత, అగస్టిన్, నవీన్, మోహన్, ఇస్మాయిల్, రవి పోతన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన ఉద్యమకారులు



ఖలీల్‌వాడి/సుభాష్‌నగర్: హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు జిల్లా కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు ప్రత్యేక బస్సులో ఆదివారం ఉదయం బయలుదేరారు. తెలంగాణ ఉద్యమకారులు వేడుకలకు తరలిరావాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానం మేరకు వెళ్లినట్లు వారు తెలిపారు. టీఎన్‌జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గైని గంగారాం, కోనేరు సాయికుమార్, ఆదే ప్రవీణ్, గైని గంగాధర్, కంజర్ భూమయ్య, లాల్‌సింగ్, పంతులు భాను, కోత్తూర్ శివ రామకృష్ణ, జొన్న రమేష్, మర్రి కిరణ్, మహేష్‌రెడ్డి, ఉన్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా పోచమ్మ పండుగ



సిరికొండ: మండలంలోని కొండూరు, గడ్కోల్, తాళ్లరామడుగు, ముషీర్‌నగర్, పోతునూర్ తదితర గ్రామాల్లో ఆదివారం పోచమ్మ పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డప్పువాయిద్యాలతో బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పుష్కలంగా పండాలని అమ్మవారికి మొక్కుకున్నారు. కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

సబ్సిడీపై జీలుగ విత్తనాలు

మోర్తాడ్: ఏర్గట్ల మండలంలోని తాళ్లరాంపూర్ సహకార సంఘంలో రాయితీ జీలుగ విత్తనాలను చైర్మన్ పెద్దకాపు శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. రైతులు భూసారం పెంచడానికి పచ్చిరొట్టను వేయాలని అందుకు జీలుగ విత్తనాలు అవసరమని తెలిపారు. రాయితీ విత్తనాల పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆడెపు గంగాప్రసాద్, ఏఈవో సాయి సచిన్ తదితరులు పాల్గొన్నారు.


విత్తనాలు అందజేస్తున్న సొసైటీ ప్రతినిధులు

నూతన కమిటీ ఎన్నిక

రుద్రూర్: మండల కేంద్రంలో మేరు సంఘం మండల నూతన కమిటీ ని సంఘ సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎ న్నుకున్నారు. అధ్య క్షుడిగా కొలాస్ గంగాధర్, ఉపాధ్యక్షులుగా ఎన్నువార్ ధర్మపురి, ఈ సాయిబాబా, ప్రధాన కార్యదర్శిగా ఆర్ సత్యనారాయణ, కోశాధికారిగా వెన్న శైలేందర్, సహాయ కార్యదర్శులుగా టి సచిన్ కుమార్, ఆర్ మారుతి, సలహాదారులుగా ఈ రవి, ఎస్ ఆనంద్, ఎస్ సత్యనారాయణ, కె నాగభూషణం, నాగమణి, సావిత్రి, కార్యవర్గ సభ్యులుగా రమేశ్, రామకృష్ణ, సాయినాథ్, గంగాసాగర్, అఖిలేశ్, రఘునంద్, సందీప్ ఎన్నికయ్యారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	73,300	వెండి (కిలో)	92,500
22 క్యారెట్స్	67,617	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	40	గాజరుగడ్డ	30	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	40	70	దోసకాయ	15	30
దొండకాయ	20	40	ఆలుగడ్డ	25	40
బీర్నిసుకాయ	100	120	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	15	30	బీట్‌రూట్	20	40
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	50	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	100	130	గోరుచిక్కుడు	70	100
పుదీనా	60	80	చిక్కుడుకాయ	80	100
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	భజే వాయు వేగం (తెలుగు) - 10.40, గం గం గణేశా (తెలుగు) - 4.30, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి (తెలుగు) - 1.30, 7.20, 10.30
స్క్రీన్-2	గం గం గణేశా (తెలుగు) - 10.45, 1.45, 7.45, భజే వాయు వేగం (తెలుగు) - 4.45, 10.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	గం గం గణేశా (తెలుగు) - 10.05, 4.10, 7.15, 10.20
స్క్రీన్-2	భజే వాయు వేగం (తెలుగు)- 1.35, 7.35, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి (తెలుగు) - 4.30, 10.30
స్క్రీన్-3	భజే వాయువేగం (తెలుగు) - 11.10, 10.40, నవి (హిందీ) - 2.05, 7.55 చోటాభీమ్ (హిందీ) - 4.50
స్క్రీన్ -4	ఫ్యూరియస్ (తెలుగు) - 1.30 లవ్‌మీ (తెలుగు) - 4.45, 10.30 హిట్‌లిస్ట్ (తెలుగు) - 7.40
దేవి	గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి (తెలుగు)
నటరాజ్	హిట్‌లిస్ట్ (తెలుగు)
విజయ్	లవ్‌మీ (తెలుగు)